విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


TITLE Code TEL TEL12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 25 మార్చి 2025 పేజీలు : 5 వేల : 2.00

## పార్లమెంటులో 'ఛావా' స్పెషల్ షో..
### సినిమాకు పీఎం మోదీ, కేంద్ర మంత్రులు




చత్రపతి శంభాజీ మహారాజ్ పై నిర్మించిన బాలీవుడ్ మూవీ 'ఛావా' పార్లమెంటులో ప్రదర్శించనున్నారు. గురువారంన పార్లమెంటు బాలయోగి ఆడిటోరియంలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో ఛావాను ప్రదర్శించే అవకాశం ఉందని సోమవారం పార్లమెంటు వర్గాలు తెలిపాయి. ఈ ప్రత్యేక ప్రదర్శనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరు కానున్నారు. శంభాజీ మహారాజ్ పాత్ర పోషించిన నటుడు విక్కీ కౌశల్‌తో సహా చిత్రంలోని మొత్తం తారాగణం స్క్రీనింగ్‌కు హాజరయ్యే అవకాశం ఉంది. ఛావాను ప్రశంసించిన ప్రధాని మోదీ:2025 ఫిబ్రవరి 21న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళన్‌లో ప్రసంగించిన సందర్భంగా ప్రధాని మోదీ ఈ చారిత్రాత్మక చిత్రాన్ని ప్రశంసించారు ."దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది ఛావా " అని అన్నారు. ఈ గుర్తింపుతో చిత్ర నిర్మాతలు సంతోషించారు. ఈ మూవీ చారిత్రాత్మక గౌరవంగా అభివర్ణించారు. ప్రధానమంత్రి భారీ ప్రశంసలు ఇచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత పార్లమెంట్ లో స్పెషల్ ప్రకటన రావడం విశేషం. ఛావా మూవీకి లక్ష్మణ్ ఉతేకర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రహమాన్ సంగీతం అందించారు. ఈ మూవీని మాడ్?డాక్ ఫిల్మ్స్ సుమారు రూ. 140కోట్ల బడ్జెట్?తో తెరకెక్కించినట్లు అంచనా. ప్రపంచ వ్యాప్తంగా రూ. 700 కోట్ల కలెక్షన్ల సునామీ సృష్టించిందీ చావా.

## రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హాట్ కామెంట్స్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు, దిగజారుడు, దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. గజ్వేల్ లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. రేవంత్ రెడ్డిపై హాట్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ కి గజ్వేల్‌కు ఉన్నది తల్లీ పిల్లల పేగుబంధమని, కేసీఆర్ గజ్వేల్‌ను తెలంగాణలో ఇతర పట్టణాలకు ఆదర్శంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఒకప్పుడు గజ్వేల్ అంటే కక్షలు, కుట్రలు, భౌతిక దాడులు, పోలీస్ కేసులు ఉండేవని, కేసీఆర్ వచ్చిన తర్వాత గజ్వేల్‌ను ప్రేమ, అభిమానాలకు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దారని చెప్పారు. గజ్వేల్‌లో అనునిత్యం అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కొనసాగించారని, దేశ ప్రధానమంత్రిని కూడా గజ్వేల్‌కు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రతి ఇంట్లో మిషన్ భగీరథ నీళ్లతో అక్కా చెల్లెళ్లను పలకరిస్తున్నారని, కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ నీళ్ల కు కోత పెట్టిందని మండిపడ్డారు. గతంలో మొదటి అంతస్తుకు నీళ్లొచ్చేవి అని, ఇవాళ నీళ్లే సరిగ్గా రావడం లేదన్నారు. ఒకప్పుడు గజ్వేల్ రైతులు సాగునీరు లేక, కరెంటు లేక, ఉన్న భూములకు ధరల్లేక ఆత్మ విశ్వాసం కోల్పోయి, ఆత్మహత్యలకు పాల్పడే ప్రాంతంగా ఉండేదని, కేసీఆర్ కృషితో ఇటు మల్లన్నసాగర్, అటు కొండపోచమ్మ సాగర్, గలగల పారే గోదావరి జలలాతో ధాన్యలక్ష్మి తాండవం చేస్తున్నదని, ఇవాళ గజ్వేల్‌లో బంగారమోలె పంటలు పండుతున్నాయని తెలిపారు. కేసీఆర్ రాకముందు గజ్వేల్‌లో పాఠశాలలు పాత బూత్ బంగ్లాలవలె ఉండేవని, కానీ కేసీఆర్ గజ్వేల్‌ను బ్రహ్మాండమైన ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిండని చెప్పారు. గజ్వేల్‌లో జరిగిన అసాధారణ ప్రగతిలో కేసీఆర్ కనపడుతారని, గజ్వేల్‌కు కలగానే మిగిలిన రైలును తెచ్చింది కేసీఆరేనని, ఎరువులు దింపే రాక్ పాయింట్ ను పెట్టించాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇవాళ చిల్లర మాటలు, కుళ్లు మాటలు మాట్లాడుతున్నారని, ఆయన పాలనలో గజ్వేల్‌కు ఒక్క రూపాయి పని అయినా జరిగిందా చెప్పాలన్నారు. కేసీఆర్ మంజూరు చేస్తే, టెండర్లు అయి, నడుస్తున్న రూ. 181 కోట్ల రూపాయల పనులు రేవంత్ రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ గజ్వేల్‌ను కండ్లల్లో పెట్టుకున్నాడని, గజ్వేల్ అభివృద్ధి మీద ఏడ్చినవు.. కుళ్లినవు.. ఇవాళ సీఎం అయ్యాక కూడా అదే ఏడుపు ఎందుకని ప్రశ్నించారు. కేసీఆర్ గర్జిస్తేనే మల్లన్నసాగర్ గేట్లు తెరిచాడని, రేవంత్ రెడ్డి పరిపాలనలో తెలంగాణ జనం అల్లాడుతున్నారని హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పేదలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్




ఉగాది రోజున పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు చెప్పనుంది. ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ నెల 30న హుజూర్ నగర్ మట్టపల్లి లో సీఎం రేవంత్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను చేస్తుంది. ఉగాది రోజున పేదల ఇళ్లలో పండగ వాతావరణం నెలకొల్పాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. దొడ్డుబియ్యం స్థానంలో... ఇప్పటి వరకూ తెలుపు రంగు రేషన్ కార్డులకు దొడ్డుబియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు. వాటి స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇక ప్రతిరోజూ పండగలా ఉగాది నుంచి జరుపుకోవాలని, ప్రతి పేద వాడి ఇంట్లో సన్న బియ్యం ఉండాలన్న లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఆదేశాలు అధికారులకు జారీ అయ్యాయి. సన్న బియ్యాన్ని సేకరించి వాటిని పేదలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ఐదు వందలు బోనస్ ఇచ్చి...ఇందుకోసం రైతులకు ఐదు వందల రూపాయలు బోనస్ ఇచ్చి ఇరవై నాలుగు లక్షల టన్నుల సన్నబియ్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. అధికారులు ఇదే పనిలో ఉన్నారు. ఉగాదికి ఇంకా వారం రోజుల మాత్రమే సమయం ఉండటంతో సన్న బియ్యం సేకరణ కార్యక్రమాన్ని వేగంగా చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పేదలకు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇన్నాళ్లు అమ్ముడుపోతున్న దొడ్డుబియ్యం స్థానంలో నేరుగా వినియోగించగల సన్నబియ్యాన్ని అందించనుంది. యాసంగిలో వచ్చే ధాన్యాన్ని సేకరించి రేషన్ కార్డుదారులకు అందించనున్నారు.

## నడిరోడ్డుపై న్యాయవాదిపై కత్తితో దాడి చేసి
# అతికిరాతకంగా హత్య



నడిరోడ్డుపై న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నాయకుడిపై కత్తితో దాడి చేసి అతికిరాతకంగా హత్య చేసిన ఘటన ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతుంది. వివరాలలోకి వెళితే.... తుమ్మలూరు ప్రాంతానికి చెందిన ఎర్రబాపు ఇజ్రాయిల్?(55) కు భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఎర్రబాపు ఇజ్రాయిల్ వృత్తి రీత్యా న్యాయవాది, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్? కాంగ్రెస్? నేత. 10 ఏళ్ల క్రితం సంతోష్?నగర్‌లోని న్యూ మారుతీనగర్? ప్రాంతానికి ఎర్రబాపు ఇజ్రాయిల్?కుటుంబం ఓ అపార్ట్?మెంట్‌లో ఒక ఫ్లాట్?కొనుగోలు చేసి ఇక్కడే నివసిస్తున్నారు. అయితే అదే ప్రాంతానికి చెందిన దస్తగిరి (50) స్థానికంగా ఎలక్ట్రీషన్? పనులు చేస్తూ అందరికి సుపరిచితం. నేను మర్డర్ చేయబోతున్న.. బెయిల్ ఇప్పించు. ఇది ఇలా ఉండగా గత కొన్ని రోజుల క్రితం దస్తగిరి న్యాయవాది అయిన ఇజ్రాయిల్? దగ్గరికి వెళ్లాడు. నేను అతి త్వరలో ఓ భార్యభర్తలను చంపబోతున్నానని, అందులో తనకు త్వరగా బెయిల్ ఇప్పించాలని ముందస్తుగా వేడుకున్నాడు. దానికి సదరు న్యాయవాది ససేమిరా అన్నాడు. తనను అలాంటి బ్రోకర్ పనులు, ఇల్లీగల్ పనులు చేయనని తెగేసి చెప్పాడు. అయినప్పటికీ న్యాయవాదికి ఫోన్లు, మెసేజ్ల ద్వారా హెల్ప్ చేయాలని లేకపోతే చంపేస్తానని ఎలక్ట్రీషన్?దస్తగిరి బెదిరించసాగాడు. దీంతో దస్తగిరి ఫోన్ నెంబర్ బ్లాక్ చేయడంతో పాటు స్థానిక పోలీస్?స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. న్యాయవాది ముందే దస్తగిరిని పోలీసులు పిలిపించి రెండు దెబ్బలు వేసి హెచ్చరించి పంపించి వేశారు. ఆ మహిళ కుటుంబం కనిపించకపోవడంతో ఈ ఘటనతో దస్తగిరి మరింత కక్ష్య పెంచుకున్నాడు. అంతేకాదు.. తాను చంపేస్తానన్న భార్యభర్తలు కనిపించకుండా పోవడానికి సదరు న్యాయవాది కారణమని భావించాడు. వాళ్లను ఎక్కడ దాచావో చెప్పాలని మళ్లీ బెదిరించసాగాడు. తీవ్రంగా గాయపడిన ఇజ్రాయిల్?అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐఎస్?సదన్ పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా దస్తగిరి చంపుదామనకున్న భార్య, భర్తలలో సదరు వ్యక్తి భార్యతో తనకు ఉన్న వివాహేతర సంబంధం కారణంగానే వారిని హతమార్చుదామన్న పథకం వేసినట్లు తెలుస్తోంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## త్వరలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు: మంత్రి పొంగులేటి



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో భూభారతి అమల్లోకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో నేడు మీడియాతో ఇష్టాగోష్ఠిలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్ కి ఆశించిన స్పందన ఉందని ఆయన తెలిపారు. అయితే గడువు పొడిగించాలనే ఆలోచన ఇప్పటి వరకూ లేదని వెల్లడించారు. ఎల్ఆర్ఎస్ కోసం డబ్బులు చెల్లించిన ప్రతి ఒక్కరికీ తగిన పరిశీలన అనంతరం ప్రొసీడింగ్స్ ఇస్తామని చెప్పారు. గతంలో 10 శాతం రిజిస్ట్రేషన్ అయిన లే అవుట్లలో.. మిగిలిన 90 శాతం ప్లాట్స్‌కు కూడా ఇప్పుడు ఎల్ఆర్ఎస్ చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ సర్వే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని.. దాదాపు వెయ్యిమంది సర్వేయర్లను నియమిస్తామని వెల్లడించారు. స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ఆధార్‌తో లింక్ చేస్తామన్న మంత్రి పొంగులేటి.. గతంలో అన్‌లైన్‌లో నమోదు చేసుకున్న 12 లక్షల సాదాబైనామీలను మాత్రమే భూభారతి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు భూభారతి అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని వెల్లడించారు.

## రాజన్నను దర్శించుకున్న జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్




**వేములవాడ మార్చి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రోజున జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వామివారి దర్శనం బాగా జరిగిందని,ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుంటున్నట్లుహొచెప్పారు.

## అరెస్టులతో సర్కారును నడపలేరు...



**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ఆశా వర్కర్ల యూనియన్ చలో అసెంబ్లీ ముట్టడికి సిఐటియు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ అరెస్టులతో సర్కారును నడపలేరని ఆశా వర్కర్లు ప్రభుత్వంపై మండిపడ్డారు ఆశ వర్కర్ల డిమాండ్లు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి వెళ్లేందుకు యత్నిస్తున్న తమను పోలీసులతో అరెస్టు చేయిస్తున్నారని మండిపడ్డారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటాం...



**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థిని,విద్యార్థులు అందుబాటులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించలనే కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున రామోజీపేటకు చెందిన 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత పాఠశాల పెద్ద లింగాపూర్ ను సందర్శించి అక్కడ ఉన్న విద్యావసతులను వంటశాలను,ల్యాబ్స్,లైబ్రరీ,ఆట స్థలము,వాటర్ ప్లాంట్స్,కంప్యూటర్ రూమ్,స్టాఫ్ రూమ్ డిజిటల్ క్లాసులకు సంబంధించిన ప్యానెల్ బోర్డు వాటి మీద పాఠాలు ఎలా బోధిస్తున్నారు అనే అన్ని రకాల అంశాలను దాదాపు రెండు గంటలు ఫీల్డ్ ట్రిప్ ద్వారా పరిశీలించారు. పిల్లలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వచ్చే సంవత్సరం ఇదే పాఠశాలలో అడ్మిషన్లు పొందుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొమ్ము రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మంద పద్మలత,మోలుగూరి అరుణ,అల్గొండ ఉమాదేవి,సూరంపల్లి శ్రీనివాస్ జోగుల పూర్ణిమ చిలుక రోజ,కుర్రు అంజలి అదేవిధంగా రామోజీపేట ప్రధానోపాధ్యాయులు సుధాకర్ శర్మ మరియు ఉపాధ్యాయురాలు నిర్మల దేవి తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



**ఇల్లంతకుంట మార్చి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఆలయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఆంజనేయ స్వామి మాల దారులకు 25కిలోల బియ్యాన్ని అల్లీయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీసరి కనుకయ్య,అల్లీయన్స్ సెక్రటరీ కునబోయిన బాలరాజు,ట్రెజరర్ బండారి నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**-రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 43 , మున్సిపాలిటీ 3 , జిల్లా పంచాయతీ శాఖ 3 , గ్రామీణాభివృద్ధి శాఖ 2 , దేవాదాయ శాఖ , సంక్షేమ , లేబర్ , వ్యవసాయ , సోషల్ వెల్ఫేర్ , బీసీ వెల్ఫేర్ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ....



**సిరిసిల్ల మార్చి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ప్రేమలత ని సోమవారం రోజున కోర్ట్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్క అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్ ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలతో పాటుగా ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించి నేరస్థులకు శిక్షలు పడే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు.

## ఆశవర్కర్లకు మద్దతుగా వేములవాడ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు



**వేములవాడ మార్చి 24( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతలేదని లాఠీ రాజ్యమేలుతోందనీ హక్కుల కోసం డిమాండ్ల కోసం నీలదిస్తే అర్ధరాత్రి అరెస్టుల పర్వం కొనసాగుతుందని వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, రామతీర్థపు రాజు,సిరిగిరి రామచంద్రం ఆరోపించారు. తమ డిమాండ్ల కోసం సోమవారం రోజున అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఆశా వర్కర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించి బిఆర్ఎస్ పార్టి పక్షాన ఆశ వర్కర్లకు మద్దతు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఆశ వర్కర్లకు న్యాయం చేయాలని కోరారు. ఆశ వర్కర్లను ముందస్తు అరెస్టు చేయడం అంటే స్త్రీ జాతిని అవమానించినట్టని అన్నారు. ఆశా వర్కర్ల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున మద్దతు తెలుపుదామని తెలిపారు. ఆశా వర్కర్ల అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో , నాయకులు మాజి కౌన్సిలర్లు మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, నరాల శేఖర్,రాంపల్లి రాంబాబు,షేక్ పర్వేజ్,ఉమర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 13 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.....**
**రాజన్న సిరిసిల్ల మార్చి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్. తెలిపారు. సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## శేరిలింగంపల్లి జనసేన తరపున చందానగర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం




**శేరిలింగంపల్లి, మార్చ్ 24 (మన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి ప్రోగ్రాంలో భాగంగా 22వ రోజు చందానగర్ డివిజన్‌లోని శుభోదయం కాలనీని జనసేన నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా, చందానగర్ డివిజన్‌లోని శుభోదయం కాలనీలో పార్క్ అన్యాక్రాంతమవుతున్న పరిస్థితిని పరిశీలించారు. పార్క్ సమస్యలు పార్క్ గోడ కూలగొట్టి ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం. పార్క్ మొత్తం ప్రైవేట్ వ్యక్తుల కన్స్ట్రక్షన్ మెటీరియల్‌తో నిండిపోవడం పార్కును ఉపయోగించకుండా నిరోధించి, నెమ్మదిగా ప్రైవేట్ ఆక్రమణకు గురి చేయడం. పార్కులో మందుబాటిళ్లు, చెత్తాచెదారితో అసహ్యకరంగా మారిపోవడం ఈ పరిస్థితిని బట్టి పార్క్ ప్రజలకు వినియోగం లేకుండా పూర్తిగా నిరుపయోగంగా మారింది. ఈ విషయంలో చందానగర్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసి, సమస్య పరిష్కారం కోసం వినతిపత్రాన్ని అందజేశారు జనసేన పార్టీ డిమాండ్లు, అక్రమంగా నిర్మించిన కట్టడాలను తక్షణమే తొలగించాలి పార్క్‌ను శుభ్రం చేసి, చెత్తాచెదారిని తొలగించాలి జిహెచ్ఎంసి భారీ గోడను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ వ్యక్తులు కట్టిన ఇల్లీగల్ కన్స్ట్రక్షన్‌ను తొలగించాలి పార్కును తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలి ఈ సమస్యను హైదరాబాద్ కమిషనర్ రంగనాథ్ సార్ దృష్టికి తీసుకెళ్లాలని జనసేన పార్టీ అభ్యర్థిస్తోంది శేరిలింగంపల్లి పార్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శేర్లింగంపల్లి నాయకులు వులిసి శ్రీనివాసరావు శేషవరపు నిరంజన్ కుమార్ చవిడిశెట్టి శ్రీనివాసరావు ప్రదీప్ సరోజ్ వెన్నెల సాయి కృష్ణారావు వేముల వీరభద్ర మరియు జనసైనికులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కెసిఆర్ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తున్నాం...



**-కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతాం..**
**- బాధిత కుటుంబాలతో చర్చించి ఆదుకునేలా చర్యలు...**
**-గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి...**
**గజ్వేల్ మార్చు 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తుండగా, కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అంక్షా రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సిద్దిపేట నుండి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ కాంగ్రెస్ నేతలను తన నివాసానికి రప్పించి డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమ్ రెడ్డి లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నెల రోజుల్లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చర్చిద్దామని, వారిని అన్ని రకాల ఆదుకునేలా చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గజ్వేల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులకు నిధులను మంజూరి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా నర్సారెడ్డి ఆరోగ్యం బాగా లేనప్పటికీ పాదయాత్ర చేపట్టడం పట్ల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో ఆయన కరచాలనం, అభివాదం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక కార్యదర్శి సాజిద్ బేగ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు లక్ష్మారెడ్డి, మోహన్, సలీం, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కిష్టా గౌడ్, నాయకులు వెంకట్ నర్సింహరెడ్డి, అట్ల భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, సుకే%శీ%దర్ రెడ్డి, సుల్తాన్, తిరుమల్ రెడ్డి, మాధవరావు, రమేష్ గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఏప్రిల్ 1 నుండి సన్న బియ్యం



**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజున సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సన్నబియ్యం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , సొంత నియోజకవర్గ మైన హుజూర్ నగర్‌లో ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు సూర్యా పేట జిల్లా హుజూర్ నగర్‌కు సీఎం రేవంత్ వస్తున్నారు. రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేం దుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలి. ఈ స్థాయిలో బియ్యం కావాలంటే 36 లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం అవసరం. ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.95 లక్షల రేషన్ కార్డులుండగా..2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన నేపథ్యంలో ఈ సంఖ్య పెరిగే అవకాశముంది.

# లక్ష మోదుగ పూలతో శివార్చనం..



**శంకరపట్నం:మార్చి24 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం మొలంగూర్ శివాలయంలో సోమవారం లక్ష మోదుగ పూలతో మహిళలు శివార్చన చేశారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి పారాయణం నిర్వహించారు. ఆలయ అర్చకులు భంగిమఠం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేములవాడకు చెందిన భక్తులు లక్ష పోగుల వస్త్రములను సమర్పించారు.

# జర్నలిస్టు లకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలి




**–బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. గంగా హుస్సేన్ బస్తీలో గత నాలుగు రోజుల నుంచి. జర్నలిస్టుల ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచితంగానే ఇండ్ల స్థలం పంపిణీ చేయాలని , జర్నలిజం వృత్తిలో నిత్యం అనేక ఓడిదుడుకులు ఎదుర్కొంటూ ప్రజా సంక్షేమం కోసం , సమాజాన్ని మేల్కొలిపేలా వార్తలు రాస్తూ, చాలి చాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న జర్నలిస్టు లకు ఇండ్ల స్థలం కోసం కోట్ల రూపాయలు చెల్లించాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా అని ప్రశ్నించారు. సమాజ హితం కోసం పాటు పడుతున్న విలేకరులకు నగదు చెల్లించి స్థలం కొనుక్కోమని చెప్పడం దారుణమని ఇకనైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉచితంగా ఇండ్ల స్థలం తో పాటు ఇందిరమ్మ ఇంటిని సైతం మంజూరు చేయాలని, ఈ అంశంపై అసెంబ్లీ లో ప్రస్థావించేలా మా పార్టీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు ల శిబిరానికి హాజరై మద్దతు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్, నాయకులు జెల్లరపు శ్రీనివాస్, చింతల చెర్వు శ్రీనివాస్, పాల్వంచ మనదల అధ్యక్షుడు రాపాక రమేష్, గుంపుల మహేష్, లక్ష్మీ దేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోతు గాంధీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేపట్టండి




**–అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24 (మనవార్త ప్రతినిధి )**

కొత్తగూడెం: రంజాన్ పండుగ సందర్బంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు,సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న అయన మున్సిపల్, పొలిసు, పంచాయతి రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు సోమవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్బంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రేత్యేక ప్రార్ధనలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పండుగ రోజు ప్రార్ధనలు నిర్వహించే ఈద్గాలు వద్ద జరిగే ప్రార్ధనల సందర్బంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి...



**–గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం..**
**–పలు కాల్వల మరమ్మతులు పైన అసెంబ్లీలో గలమెత్తిన ప్రభుత్వ విప్..**
**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య..**
**–యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజు అసెంబ్లీలో నిర్వహించిన రేషన్ డీలర్ల సమస్యల పై , గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం పై , అదేవిధంగా పలు కాల్వల మరమ్మతులు పైన ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తన గలాన్ని వినిపించారు. తాగు , సాగు నీటికోసం గంధమల్ల నిర్మాణం పనులు త్వరితగతిన ప్రారంభించాలి. విప్ బీర్ల అయిలయ్య ప్రసాగింస్తూ ఆలేరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన కరువు పీడిత ప్రాంతం ఇక్కడ ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అందరూ వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తురనీ అన్నారు. సాగునీటికి తాగునీటికి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో తలాపునే ఉన్న తపాసు పల్లి , నవాబుపేట రిజర్వాయర్ నుండి రాజపేట , గుండాల మండలాలకు శాశ్వత ప్రతిపాదికన నీటి కేటాయింపు చేసి కాలువలకు మరమ్మతులు చేసి సాగునీరు అందించాలని కోరారు. ఆలేరు నియోజకవర్గానికి వరప్రదాయిని అయిన గంధమల్ల రిజర్వాయర్ కు ఈ ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించి రిజర్వాయర్ ను తొందరగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ కోరారు.రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి.ఎలక్షన్స్ ముందు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు హామీ ఇచ్చిన విధంగా ప్రతి డీలర్ కు 5000 రూపాయల వేతనము , క్వింటాలుకు 3000 కమిషన్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లిస్తామని మాట ఇవ్వడం జరిగింది. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వారికి ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# సర్వే నెంబర్ 647 లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలి..




**– జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించిన అమ్మ వెంకటేష్ యాదవ్...**

**జమ్మికుంట, మార్చి 24( మన వార్త ప్రతినిధి ):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 647 సర్వేనెంబర్ లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని 633 సర్వే నెంబర్ గా దొంగ పట్టా చేయడం జరిగిందని దానిపై చర్యలు తీసుకోవాలని అమ్మ వెంకటేష్ యాదవ్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..647 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల భూమి ఏ విధంగా తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేశారు అని, అలాగే 647 సర్వే నెంబర్లు దాదాపు నాలుగు ఎకరాల భూమి దొంగ రిజిస్ట్రేషన్ చేయడం స్థలం ఒక చోట ఉన్న సర్వేనెంబర్ మరొక చోట ఉన్న పత్రాలను కలెక్టరు కి సమర్పించి దీనిపైన వివరణ కోరడం జరిగిందని, తక్షణమే సంబంధిత అధికారులను కేటాయించి ప్రభుత్వ భూములను కాపాడి ఆ స్థలాన్ని గూడు లేని నిరుపేద ప్రజలకు కేటాయించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.

# అగ్రహారం అంజన్న ఆలయ నూతన ఈవోగా నాగారపు శ్రీనివాస్



**వేములవాడ మార్చి 24 ( మనవార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ హనుమాన్ దేవస్థానం ఆలయ నూతన ఈవోగా సోమవారం నాగారపు శ్రీనివాస్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ ఈవో మారుతి, నూతన ఈవో నాగారపు శ్రీనివాస్ కు బాధ్యతలను అప్పగించారు. అనంతరం ఆలయ సిబ్బంది, అర్చకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నూతన ఈవో ను స్వామివారి మండపంలో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు వేములవాడ లో పావని గౌడ్



**వేములవాడ మార్చి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

గత నెలలో మల్కపేట రిజర్వాయర్ నుండి ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండా గ్రామానికి కొబ్బరికాయ, కుంకుమ పసుపు చల్లి కాలువ ద్వారా నీళ్ల ఒకరోజు వదిలినందుకు ఆశతో రైతులు మోటార్లు కొనుక్కొని మరుసటి రోజు నుండి నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని రైతుల ఇబ్బందుల మీద కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని ప్రశ్నిస్తే వేములవాడ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నాయకులు అక్రమంగా కేసు పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల వారు చేసిన ఫిర్యాదులో ఈ కాలువ వేములవాడ నియోజకవర్గంకి చెందినది కాదని ఫిర్యాదు చేయడం విడ్డూరమని పావని గౌడ్ అన్నారు. ప్రభుత్వ విప్ అయిన ఆది శ్రీనివాస్ ని జిల్లాకి బాధ్యత గల నాయకుడిగా గుర్తించలేకపోవడం కాంగ్రెస్ నాయకుల అవివేకానికి నిదర్శనం అని అయినా నేను అడిగినట్టు రైతులకు నీళ్లు ఇవ్వాల్సింది పోయి రైతుల గురించి ప్రశ్నించిన నా మీద అక్రమ కేసు పెట్టడం ఏంటని ఎద్దేవా చేశారు..పట్టించు,కొట్టించు,విడిపించు భయపెట్టేలా కేసులు పెట్టించడం ఈ ప్రాంతంలో పరిపాటిగా ఉందనీ వింటున్నానని పావనీ గౌడ్ అన్నారు.ఇలాంటి అక్రమ కేసులకు భయపడేది లేదని,ప్రతిరోజు తెలంగాణ ప్రజల పక్షాన తెలంగాణ రైతుల పక్షాన వారి గొంతుకై నిలిచి ప్రశ్నిస్తూనే ఉంటాను అని స్పష్టం చేశారు.మరి కేసు విషయమై మా పార్టి లీగల్ టీం అడ్వకేట్లు లలితా రెడ్డి,జూకంటి ఆమృత్ రావు గార్లచే పోలిస్ స్టేషన్ లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ (3) క్లాజ్ ద్వారా నోటిస్ అందుకున్నానని పావనీ గౌడ్ తెలిపారు. నాకు మద్దతుగా వచ్చిన బిఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు,సోషల్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మశెట్టి విజయ్,కందుల క్రాంతి కుమార్,గోస్కుల రవి,మారం కుమార్,జోగిని శంకర్,ఆరేపల్లి నరేష్,పసుల ఆంజీ,పోతు ఆనీల్,ఉమర్,గోపు మధు,పర్వేజ్,రాకేష్,సుంకపకరాజు,రఫి,సాయికృష్ణ,సంతోష్,షాహిద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర గ్రౌండ్ అంగన్వాడి సెంటర్ అన్నప్రాసన కార్యక్రమం



**వేములవాడ మార్చి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ సరస్వతి నిర్వహించారు అంగన్వాడి కేంద్రంలో 0-5 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి సెంటర్ లో అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహిస్తామని సరస్వతి తెలిపారు పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు పోషకాహారం కలిగిన ఆహారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి ఆయా పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్ ఫైనల్ ఇయర్




**గంభీరావుపేట మార్చి 24 మన వార్త ప్రతినిధి,**
గంభీరావుపేట మండల కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు గత 21, 22 తేదీలలో జరిగిన జిల్లాస్థాయి కి ఐదుగురు ఎంపికై అందులో దేవ రవలిక 26 తారీకు జరగబోయే రాష్ట్రస్థాయిలో"వన్ నేషన్,వన్ ఎలక్షన్ వికసిత్ భరత్, యూత్ పార్లమెంటరీ వారి సారథ్యంలో జరగబోయే ఉపన్యాసమునకు ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. విజయలక్ష్మి మరియు అధ్యాపక బృందం అభినందించి రాష్ట్ర స్థాయి నుంచి దేశస్థాయికి ఎంపిక కావాలని ఆశీర్వదించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందుకు చాలా సంతోషంగాను ఆనందంగా ఉందని దేవ రవళిక వ్యక్తం చేశారు.

## శంకరపట్నం మండల జర్నలిస్ట్ యూనియన్ ఎన్నిక



**శంకరపట్నం:మార్చి24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం పరిధిలోని ఓ వేడుక మందిరంలో సోమవారం టియుడబ్ల్యూజే జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొరిమి వెంకటస్వామి ఆధ్వర్యంలో మండల జర్నలిస్టు యూనియన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోపు శ్రీనివాస్ రెడ్డి(నమస్తే తెలంగాణ) అధ్యక్షులుగా కోరెం శ్రీనివాస్ రెడ్డి(సాక్షి) ఉపాధ్యక్షులుగా తాళ్లపెల్లి సాగర్(అక్షరం) నేరెళ్ల సంతోష్ (మనవార్త) పల్లె స్వరూప (నమస్తే) ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్(వార్త శక్తి) సంయుక్త కార్యదర్శి కత్తెరమల్ల కిరణ్(ఉదయం టీవీ) ఆర్గనైజింగ్ సెక్రెటరీ చింతం వెంకటేష్ (చురకలు) అధికార ప్రతినిధులు బక్కి ప్రణదీప్(తెలంగాణ తేజ) గరిగే రంజిత్(జనం న్యూస్) కోశాధికారి గొర్ల అనిల్ (శేనార్తి మీడియా) ప్రచార కార్యదర్శి తుమ్మ సుధాకర్(చట్టం) కార్యవర్గ సభ్యులుగా దేవునూరి రాకేష్(వి6 వెలుగు) ఎలకపల్లి సుధీర్(ముద్ర) కాటం సంపత్ రెడ్డి (భారత్ వార్త) బక్కి అనిత్(క్యూ న్యూస్) పెద్ది గట్టయ్య (ఉదయించే సూర్యుడు) తాల్ల సురేష్(ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల జర్నలిస్ట్ యూనియన్ కమిటీ సభ్యులను మండల మాజీ ప్రజాప్రతినిధులు,అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవ సంస్థ నాయకులు, శుభాకాంక్షలు తెలిపారు.

## ఐక్యత ఫౌండేషన్ వారిచే ముస్లిం మైనార్టీలకుఖర్జూర పళ్ళ బాక్సుల పంపిణీ



**మార్చి 24 మన వార్తాప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లోని వెల్జాల్ జామే మస్జీద్ లో అంతారం, జూలపల్లి, చౌదర్ పల్లి, మాదాయ పల్లి, జగబోయినపల్లి గ్రామాల ముస్లిం సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఖర్జూర పండ్ల బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోజామే మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయీద్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.ఆరిఫ్, రషీద్, ఎండి యూసుఫ్ ,గులం హుస్సేన్, అబ్దుల్ ఖాదర్,ఇమ్రాన్, ఖాజా మైనద్దీన్, జాఫర్,అబ్బాస్, అలిమ్, అబ్దుల్ ఖాదర్, నయ్యుమ్,మన్నాన్,నాసిర్ ,రహీం,అరిఫ్,సలీం,ఆసిఫ్,అహ్మద్ ,హసిబ్,సయ్యద్ గౌస్, అక్బర్, ఆప్తాబ్, గౌస్ , సోహెల్, ఆదిల్, ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ట్రాన్స్ఫర్ ఏర్పాటు...



**గంభీరావుపేట మార్చి 24 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం జరిగింది. లో వోల్టేజ్ , కారణంగా రైతులకు ఇబ్బందికరంగా మారడంతో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సెస్ చైర్మన్ గౌరనేని నారాయణరావు అలాగే కొత్తపెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మేడం భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజాం ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలుక రాజు పెద్దూరు గణేష్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## ఆశ వర్కర్లుముందస్తు అరెస్టు..



**గంభీరావుపేట మార్చి 24 మనవార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలో కమిషనరేట్ ముట్టడి వెళ్తున్న, మండల ఆశా కార్యకర్తలు తమ డిమాండ్ల సాధన కోసం నిరసనగలం తెలిపేందుకు వెళుతున్న క్రమంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఫిక్స్డ్ జీతం ఆరోగ్య బీమా ఉద్యోగాల రెగ్యులరైజేషన్ కోసం హైదరాబాదులో చేపట్టిన నిరసన కార్యక్రమానికి సోమవారం మండలానికి చెందిన పలు ఆశా కార్యకర్తలు సిద్ధమయ్యారు. ఇది తెలుసుకున్న పోలీసులు ఉదయమే 5 గంటల ప్రాంతంలో ఆశా కార్యకర్తలను ముందస్తు అరెస్టు చేశారు.

## ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా

## కృషి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ని అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు



**–సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా ఐపిఎస్ చేతుల మీదుగా డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24 (మనవార్త ప్రతినిధి )**
జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి ఈ రోజు సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ రోజు హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వీటిని స్వీకరించారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్ధవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది. జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

## నూతన ఎమ్మార్వో ని సత్కారం...



**గంభీరావుపేట మార్చి 24 మన వార్త ప్రతినిధి**
గంరావు పేట మండల కేంద్రంలోని నూతనంగా బదిలీ పై వచ్చిన ఎమ్మార్వో మారుతి రెడ్డిని, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి , సెస్ డైరెక్టర్ నారాయణరావు, శాలువాతో సత్కరించినారు.

## ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలకై నిరుద్యోగ యువకులు బారులు

**గంభీరావుపేట మార్చి 24 మనవార్త ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు నిరుద్యోగ యువకులకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ బారులు తీరుతున్నారు. పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం నిరుద్యోగ యువత నుండి ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రలు జత చేయవలసిందిగా రెవెన్యూ కార్యాలయానికి యువకులు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉండడంతో, దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారికి కార్యాలయంలో అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చెయ్యలేరు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు అందరూ ఒకటే లైన్ నిలబడి ఇబ్బందికరంగా ఉందని మహిళలు వండిపడుతున్నారు. ఈనెల 17 నుండి మొదలైన పథకం వచ్చే నెల 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ముందస్తుగానే యువకులు కుల ఆదాయ సర్టిఫికెట్లకై దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు, మరోవైపు తాసిల్దార్ కార్యాలయం యువకులతో కిటకిటలాడుతున్నాయి.

## కెసిఆర్ ను వెంటనే భర్తరఫ్ చేయాలి



**–అంక్షరెడ్డి ఆధ్వర్యంలో గవర్నర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత..**

**గజ్వేల్ మార్చు 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ జీత భత్యాలు పొందుతూ ప్రజలకు అందుబాటులోకి రాకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం నాడు రాజ్ భవన్, గవర్నర్ కార్యాలయంలో గజ్వేల్ కాంగ్రెస్ నేతలు పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. గత 15 నెలలుగా కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు కనిపించడం లేదని, ఇక్కడి సమస్యలు పరిష్కరించడం లేదని, సుమారు రూ 58 లక్షల జీతభత్యాలు పొంది నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ను బర్తరఫ్ చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, న్యాయవాది సాజిద్ బేగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సిరెడ్డికి సంఘీభావం



**గజ్వేల్ మార్చి24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ గోస పోరుబాట పాదయాత్ర సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర సోమవారం రాజ్ భవన్ కు చేరుకుంది. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డిని, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డిని కలిసి గజ్వేల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు రాజగౌడ్ ,రాజమల్లయ్య గౌడ్ ,జంగం బలంరామ్ గౌడ్,రేగొండ గౌడ్ ,అశోక్ గౌడ్ ,నక్క రాములు గౌడ్ ,జంగం రమేష్ గౌడ్ ,సత్య నారయణగౌడ్ ,పంజాల అశోక్ గౌడ్,అబ్కారి సుధాకర్ గౌడ్,సాయితేజ్ గౌడ్,షశాంక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



**గజ్వేల్ మార్చు 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం శ్రీ గిరిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ శ్రీ గిరిలక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతి ఏటా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలకు భక్తులు ఆయా ప్రాంతాలనుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు.మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయానికి ముఖ్యఅతిధిగా ఉమ్మడి మెదక్ ఏం ఎల్ సి డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ఒకే రేఖపైన వెలసిన మూడు దేవాలయాలు అయినా యాదగిరి, నాచాగిరి, శ్రీగిరి క్షేత్రాలని , అందులోనే భాగంగా నేడు శ్రీగిరి పల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ గిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం ఎంతో మహిమగల దేవాలయం అని, ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా స్వామి వారి కల్యాణమహోత్సవం నిర్వహించడం సంతోశకరమైన విషయం అని, తెలంగాణ వచ్చాక తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలయాల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేశారాని ఈ సందర్బంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ చంద్ర మోహన్ రెడ్డి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రాజకీయ అజ్ఞాని..

**–బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు..**



**జమ్మికుంట, మార్చి 24( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి లేదు అని కేటీఆర్ అనడం అతని రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడిన మాటలను చూసి ప్రజలను నవ్వుకుంటున్నారని తెలిపారు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుందని, కానీ బిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేదని, అనేక సీట్లలో డిపాజిట్ కూడా రాలేదనే విషయం కేటీఆర్ మర్చిపోయినట్టున్నాడని అన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసే అభ్యర్థులు లేక ఎన్నికల నుండి తప్పుకున్నదని విమర్శించారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పట్టభద్రులు, టీచర్స్ స్థానాలను రెండింటినీ గెలవడం జరిగిందని ఈ విషయాన్ని మర్చిపోయి కేటీఆర్ మాట్లాడడం హాస్యాస్పదం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ రోజు రోజుకు ఉనికి కోల్పోతుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోయే పరిస్థితి కనబడుతుందని, అదే మనోవేదనతో కేటీఆర్ మాట్లాడుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని తెలిపారు.

## పవన్ ఫ్యాన్స్ ఇక ఊపిరి పీల్చుకోండి



హరిహర వీరమల్లు కు పక్కాగా మోక్షం లభించేలాగే కనిపిస్తుంది. అప్పుడెప్పుడో కరోనా సమయంలో మొదలుపెట్టిన ఈ .. నాలుగేళ్లుగా అండర్ ప్రొడక్షన్‌లోనే ఉంది.చివరికి మే 9న విడుదల తేదీ కన్ఫర్మ్ చేసుకుంది.అప్పటికైనా వస్తుందా అంటూ అభిమానులు అనుమానిస్తున్నా.. మేకర్స్ మాత్రం ఈసారి ఆన్ టైమ్ పక్కా అంటున్నారు. 4 రోజులు మినహా.. హరిహర వీరమల్లు షూటింగ్ పూర్తైపోయింది. నేడోరేపో పవన్ ఈ కాస్త పూర్తి చేయాలని చూస్తున్నారు.ఆయన వచ్చేలోపే పోస్ట్ ప్రొడక్షన్ కూడా వేగంగా పూర్తి చేస్తున్నారు మేకర్స్. తాజాగా డబ్బింగ్ కూడా స్టార్ట్ చేసారు. అందుకే మార్క్ ది డేట్ అంటూ మరోసారి ట్వీట్ చేసారు వీరమల్లు టీం. ముందు మార్చి 28 అనుకున్నా.. చివరి నిమిషంలో మరోసారి వాయిదా తప్పలేదు.మే 9 అంటే 50 రోజుల సమయం ఉంది. అందులో పవన్ ఒక్క 10 రోజులు ఈ పై కాన్సన్ట్రేషన్ చేసినా చాలు.. వీరమల్లు పనైపోతుంది. ఆ నమ్మకంతోనే అనుకున్న తేదీకి వస్తామంటున్నారు మేకర్స్. పవన్ కూడా ఈ నుంచి ఫ్రీ అవ్వాలని చూస్తున్నారు.ప్రమోషన్ మాత్రం పవన్ కళ్యాణ్ లేకుండానే ప్లాన్ చేస్తున్నారు దర్శక నిర్మాతలు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మాత్రం పవన్‌ను తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దాదాపు 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో ఏఎం రత్నం ఈ ను నిర్మిస్తున్నారు. పైగా ఇది హరిహర వీరమల్లు పార్ట్ 1 మాత్రమే.. పవన్ ఇప్పుడున్న బిజీకి రెండో పార్ట్ ఇప్పట్లో రావడమైతే కష్టమే.

## ఆశ వర్కర్లు ముందస్తు అరెస్ట్..




**జమ్మికుంట, మార్చి 24( మన వార్త ప్రతినిధి):**
చలో హైదరాబాద్ వెళ్తున్న ఆశ వర్కర్లను ముందస్తు పోలీసులు అరెస్టు చేశారు. ఆశ వర్కర్లను ముందస్తు చేయడాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఖ%శీ%డించారు.ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం రూ 18000 లు చెల్లించాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు అందించాలని, రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని, తదితరు డిమాండ్ల పరిష్కార సాధన కోసం రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు సోమవారం జమ్మికుంట మండల పరిధిలో ఉన్న ఆశ యూనియన్ నాయకులు,ఆశా కార్యకర్తలు చలో హైదరాబాద్ వెళ్లకూడదని ఆదివారం రాత్రి నుండే పోలీసులు అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. ప్రజా పాలనా అని చెప్పుతూన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలు పోరాటాలను,అక్రమ అరెస్టులతో ఆపలేరని, సమస్యలను పరిష్కరించకుండా, అణచివేతలు నిర్బంధాలతో పోరాటాలను ఆపలేరని ఇప్పటికైనా తదితర రంగాలలో ఉన్న కార్మిక ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనట్లయితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, సుజాత, కళా, సరిత, విజయ, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## పైపు లైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు...

**–ఎమ్మెల్యే కవ్వంపల్లి..**



**శంకరపట్నం:మార్చి 24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్,శంకరపట్నం, గన్నేరువరం మండలాలకు రూ. 71.40 లక్షల రూపాయలు మంజూరైనట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా మండలాల్లోని గ్రామాల్లో పైపు లైన్లు వేసేందుకు ఈ నిధులు మంజూరైనట్టుగా ఆయన వివరించారు.మానకొండూర్ మండలానికి రూ.35.30 లక్షలు మానకొండూర్ మండలానికి రూ.35.30 లక్షలు మంజూరు కాగా,ముంజంపల్లి గ్రామానికి రూ.8.30 లక్షలు,చెంజర్లకు రూ. 5 లక్షలు,గంగిపల్లికి 9.50 లక్షలు,బంజేరుపల్లికి రూ. 4 లక్షలు,కొండపలకలకు రూ. 8.30 లక్షలు కేటాయించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. శంకరపట్నం మండలానికి రూ.19.40 లక్షలు శంకరపట్నం మండలానికి 19.40 లక్షలు మంజూరు కాగా,అర్కండ్ల గ్రామానికి రూ.50వేలు,గద్దపాకకు లక్షా 50వేలు,కాచాపూర్ కు రూ.2 లక్షలు,కేశవపట్నానికి రూ.3 లక్షలు,కొత్తగట్టుకు రూ. 2 లక్షలు,లింగాపూర్ కు లక్షా 50వేలు,మెట్ పల్లికి రూ.40వేలు,ముత్తారానికి లక్షా 50వేలు,రాజాపూర్ కు రూ.లక్షా 50వేలు,తాడికల్ కు రూ.2.50 లక్షలు, చింతగుట్టకు లక్ష రూపాయలు కేటాయించినట్టు ఎమ్మెల్యే వివరించారు.గన్నేరువరం మండలానికి రూ.16.70 లక్షలు గన్నేరువరం మండలానికి రూ.16.70 లక్షలు మంజూరు కాగా, పంతుల్ కొండాపూర్ గ్రామానికి రూ. 2 లక్షలు, హన్మాజీపల్లికి రూ.60వేలు, గునుకుల కొండాపూర్ కు రూ.లక్ష,మాదాపూర్ కు రూ.లక్ష, గన్నేరువరానికి రూ.3.50 లక్షలు, చొక్కారావుపల్లికి రూ.2 లక్షలు, ఉసాంబయ్యపల్లికి రూ.2 లక్షలు, చాకలివానిపల్లికి రూ. 2 లక్షలు,గుండ్లపల్లికి రూ.2 లక్షలు కేటాయించినట్టు డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.

## గజ్వేల్ పోరుబాట పాదయాత్ర విజయవంతం



**గజ్వేల్ మార్చు 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ల ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ గోస పోరుబాట పాదయాత్ర సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం నుండి రాజ్ భవన్ వరకు పాదయాత్ర నిర్వహించి సోమవారం నాడు రాజ్ భవన్ కు చేరుకొని గవర్నర్ కార్యాలయంలో కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జంగం రమేష్ గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ల ఆధ్వర్యంలో చేపట్టిన గజ్వేల్ గోస పోరుబాట పాదయాత్రలో ఐదు రోజులుగా వారి వెంట పాదయాత్రలో పాల్గొన్నానని, గజ్వేల్ గోస పోరుబాట పాదయాత్ర విజయవంతం అయినందుకు సంతోషం ఉందని అన్నారు.గత 15 నెలలుగా కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు కనిపించడం లేదని, ఇక్కడి సమస్యలు పరిష్కరించడం లేదని, సుమారు రూ 58 లక్షల జీతభత్యాలు పొంది నియోజకవర్గ ప్రజలను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని వినతి పత్రం రాజ్ భవన్ గవర్నర్ కార్యాలయంలో అందజేశామని తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.